మైదానం కోసం..

- పేరుకే 140 ఏళ్ల ఘన చరిత్ర..
- పీఆర్ డిగ్రీ కళాశాలలో కానరాని క్రీడా వసతుల అభివృద్ధి
- క్రీడా నిధికి అరకొర కేటాయింపు
- క్రీడాకారులకు ప్రతిభ ఉన్నా.. ప్రోత్సాహం కరవు
- అంతర్ కళాశాలల ఎంపికలకూ చాలని సౌకర్యాలు



పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముఖద్వారం

నాగమల్లితోట జంక్షన్(కాకినాడ సిటీ): నగరంలోని పిఠాపురం రాజా ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పీఆర్ డిగ్రీ కాలేజీ) ఈ పేరు చెబితే తెలియని వారుండరంటే అతిశయోక్తి కాదు. సుమారు 140 ఏళ్ల ఘన చరిత్ర కలిగిన కళాశాల ఇది. ఎందరో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను అందించిన కళాశాల. క్రీడల్లో ఖ్యాతి గడించిన ఈ కళాశాల విద్యార్థులు ఉన్నత ఉద్యోగాల్లో దేశ, విదేశాల్లో స్థిర పడ్డారు. నేడు కళాశాల క్రీడా మైదానంలో, కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వివిధ ప్లే ఫీల్డ్‌లో సరైన క్రీడా వసతులు లేక, కళాశాల క్రీడా నిధులు వినియోగం కాక, దాతల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. యూనివర్సిటీ స్థాయి, కళాశాల స్థాయి క్రీడా ఎంపికలకు అవుట్ డోర్ ప్లే ఫీల్డ్స్ అనువుగా లేకపోడంతో ఇండోర్ క్రీడల ఎంపికలకే ఈ కళాశాల పరిమితమవుతోంది. కళాశాల వ్యాయామ విభాగం, క్రీడా వసతులు మెరుగుపర్చాలని పలువురు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు కోరుతున్నారు.

సువిశాల ప్రాంగణం

కాకినాడ పిఠాపురం రాజా ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1884లో ప్రారంభమైంది. సుమారు 35.6 ఎకరాల సువిశాల ప్రాంగణంలో దీనిని ఏర్పాటు చేశారు. యూజీసీ 2(ఎఫ్), 12(బి), కోడ్:1028, 1956 నిబంధనల ప్రకారం, గుర్తింపు పొందిన కళాశాల. ఇది 2000 సంవత్సరం వరకు ఆంధ్రా యూనివర్సిటీ పరిధిలో ఉంది. అదే ఏడాది కళాశాల స్వయం ప్రతిపత్తి పొందింది. ప్రస్తుతం ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలో కొనసాగుతోంది. కళాశాలలో 24 విభాగాల్లో 31 అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, 5 పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు, 8 పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లు నిర్వహిస్తున్నారు. మొత్తం 130 మంది అధ్యాపకులు, 39 మంది అధ్యాపకేతర సిబ్బంది పనిచేస్తున్నారు. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో సుమారు 1,765 మంది బాలురు, 1,408 బాలికలు, పీజీ కోర్సుల్లో సుమారు 91 మంది బాలురు, 102 మంది బాలికలు చదువుతున్నారు.

అందుబాటులో ఉన్న క్రీడలివే..

కళాశాలలో ఫుట్‌బాల్, అథ్లెటిక్స్ ట్రాక్, మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం, షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం, క్రికెట్ మైదానం, బాస్కెట్‌బాల్ కోర్టులు, వాలీబాల్, ఖోఖో ఫీల్డ్‌లు ఉన్నాయి. క్రీడల పరంగా యూజీసీ గుర్తింపు ఉన్న కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్, ఖేలో ఇండియా, ఎంపీ ల్యాడ్స్ నిధులు, కళాశాల క్రీడా నిధులు అందుబాటులో ఉంటాయి. గతంలో 2011లో యూజీసీ గ్రాంట్స్ నుంచి ఏర్పాటు చేసిన మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియంలో చాలీచాలని వసతులుంటే, దాతల సహకారంతో లైటింగ్ సౌకర్యం కల్పించారు. మ్యాట్‌లతో కబడ్డీ శిక్షణ అందిస్తున్నారు. కళాశాల అల్యూమిన నిధుల నుంచి మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేశారు.

కొద్దిపాటి వర్షానికే..

మైదానంలో ఉన్న అథ్లెటిక్స్ ట్రాక్ చిన్నపాటి వర్షానికే ముంపునకు గురవుతోంది. క్రీడలకు సౌకర్యంగా లేకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందులు పడుతున్నారు. బాస్కెట్‌బాల్ కోర్టులో మార్కింగ్ లేక ఆడుకోవడానికి అనువుగా లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల అవుట్ డోర్ ఫీల్డ్స్ అన్నీ మోకాలు ఎత్తు గడ్డితో నిండిపోయాయి. ప్రతి ఏడాది కళాశాలకు చెందిన విద్యార్థులు అంతర్ కళాశాల, అంతర్ విశ్వవిద్యాలయ పోటీల్లో ప్రతిభ కనబరుస్తూ, బహుమతులు సాధిస్తున్నారు. అయినా క్రీడా సౌకర్యాల అభివృద్ధి అంతంతమాత్రంగా ఉండడంపై క్రీడాభిమానులు, వాకర్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.


పీఆర్ కళాశాల క్రీడా మైదానం ముఖ ద్వారం


కళాశాల క్రీడా మైదానం దుస్థితి


మార్కింగ్ లేక, అనువుగా లేని బాస్కెట్‌బాల్ కోర్టు

అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

గత ఏడాది రూ.లక్ష కళాశాల నిధులతో క్రీడా పరికారాలు కొనుగోలు చేశాం. ఈ ఏడాది క్రీడలకు రూ.రెండు లక్షల బడ్జెట్ కేటాయించాం. అవుట్‌డోర్ ప్లే ఫీల్డ్స్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ తిరుపాణ్యం, ప్రిన్సిపాల్, పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కాకినాడ

కూర్మావతారంలో సీతారామస్వామి


కూర్మావతారంలో దర్శనమిచ్చిన స్వామివారు

బోట్‌క్లబ్: రజిత చిన్న దశావతార అలంకార ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక మెయిన్ రోడ్డులో ఉన్న సీతారామస్వామి కూర్మావతారంలో దర్శనమిచ్చారు. స్వామి వారికి ఉదయం అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ


పాఠశాలకు అందించిన కంప్యూటర్లతో సిబ్బంది

కాకినాడ సిటీ: నగరంలోని మెక్లారిన్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ వినియోగం, పరిజ్ఞానం అందించేందుకు వీలుగా ఐడీబీఐ బ్యాంకు సిబ్బంది రెండు డెస్క్ టాప్ కంప్యూటర్లు శుక్రవారం బహూకరించారు. బ్యాంకు డీజీఎం వి సునీత ఈ కంప్యూటర్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేఈసీ సెనెత్, బి ధర్మాజీరావు, రాజశేఖర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

డిసెంబర్ 1న శెట్టిబలిజ కార్తిక వన సమారాధన

బోట్‌క్లబ్: శెట్టిబలిజ సంఘం కార్తిక వన సమారాధన స్థానిక రెవెన్యూ కాలనీలో ఉన్న సాంబమూర్తినగర్‌లో డిసెంబర్ 1న జరుగుతుందని ఆహ్వాన కమిటీ కన్వీనర్ గెద్దాడ వేంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక సాంబమూర్తినగర్‌లోని శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం కార్తిక వన సమారాధన ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. పెద్దఎత్తున శెట్టిబలిజ సోదరులు హాజరవుతున్నందున భారీ ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పిల్లలకు, పెద్దలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆహ్వాన కమిటీ సభ్యులు పితాని నూకరాజు, పితాని శ్రీనివాసరావు, చింతాకుల శ్రీనివాస్, పెంకె రవి, పిల్లి శ్రీనివాస్, కాకరపల్లి చంద్రశేఖర్, అంగటి రాంబాబు, బత్తిన నూకరాజు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవం

బాలాజీచెరువు: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 106వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు స్థానిక ద్వారంపూడి భాస్కరరెడ్డి కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ కాకి సాయి మనోహర్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఖాతాదారులకు కావాల్సిన సేవలన్నీ తమ బ్యాంక్ అందిస్తుందన్నారు. అన్ని రకాల వాణిజ్య, వాహన, గృహ, విద్య తదితర రుణాలు అందిస్తున్నామన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులను సత్కరించారు. కార్యక్రమంలో బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ గంటి నారాయణరావు, డిప్యూటీ రీజనల్ హెడ్ వింజమూరి కృష్ణమాచారి పాల్గొన్నారు.

18న విజయవాడలో ఎస్ఎఫ్ఐ మహా ధర్నా


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

కాకినాడ సిటీ: విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఈ నెల 18న విజయవాడలో మహాధర్నా నిర్వహిస్తున్నట్టు సంఘ జిల్లా కమిటీ పేర్కొంది. ఈ మేరకు పోస్టర్‌ను శుక్రవారం ఇక్కడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పి వరహాలు, ఎం గంగా సూరిబాబు, ఏ వాసుదేవ్, కె మణికంఠ, సంజయ్, విపిన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిర్సాముండా జయంతి


బిర్సాముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

కాకినాడ రూరల్: అచ్చంపేట జంక్షన్ వద్ద నన్నయ ఎంఎస్ఎన్ పీజీ సెంటరులో బిర్సాముండా 150వ జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రోగ్రాం కన్వీనర్ మధుకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పోచయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. డాక్టర్ పోచయ్య మాట్లాడుతూ, వేద కాలం నుంచి వికసించిన భారతీయ సంస్కృతిని వారసత్వంగా స్వీకరించిన గిరిజనులు.. నేటికీ ఆచార సంప్రదాయాలు పాటిస్తున్నారని విశదీకరించారు. భాష, యాస, కట్టు, బొట్టు కోసం, అలాగే అడవి, చెట్టుపుట్ట, నీటి రక్షణ కోసం ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ఉద్యమించిన యువకుడు బిర్సాముండా అని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు డాక్టర్ నానిబాబు, అయజ్ రతన్, నదీమ్, స్టీఫెన్, హారిక, వరప్రసాద్, హరిబాబు, మణికంఠేశ్వరరెడ్డి, అప్పారావు, శ్రీదేవి, మనోజ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు



కాకినాడ

ఆనంద్ సినిమాస్:	మట్కా, కంగువా, క, అప్పుడో ఇప్పుడో ఎప్పుడో
దేవీ స్క్రీన్స్:	మట్కా, కంగువా, అమరన్
పద్మప్రియ:	దేవర పార్ట్–1
శ్రీపియ:	మట్కా
సీఅండ్‌సీ–1:	క
సీఅండ్‌సీ–2:	అమరన్
సూర్య:	మట్కా
సూర్య:	అమరన్
లక్ష్మి:	గ్లాడియేటర్–2
సత్యగౌరి:	మట్కా
తిరుమల:	కంగువా

పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలి


వేళంగి లైబ్రరీలో పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థులు, పాఠకులు

కరప: విద్యార్థి దశ నుంచి పుస్తక పఠనం అలవర్చుకోవాలని పలువురు వక్తలు అన్నారు. వేళంగి ఉప గ్రంథాలయంలో శుక్రవారం పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. గ్రంథాలయాల వారోత్సవాల్లో భాగంగా రెండో రోజు ఈ పుస్తక ప్రదర్శనను లైబ్రేరియన్ పాట్నీడి వెంకటరంగయ్య మెర్లాస్ జెడ్పీ ఉన్నత పాఠశాల పీడీ పడాల గంగాధర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గ్రంథాలయంలో అన్ని వర్గాల ప్రజలకు అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వేళంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాలల విద్యార్థులు, పరిసర గ్రామాల నుంచి పాఠకులు ఈ పుస్తక ప్రదర్శనను తిలకించారు. కరప లైబ్రరీలో కూడా వారోత్సవాలను పురస్కరించుకుని రికార్డు అసిస్టెంట్ ఎస్‌వీఎస్ ఫణికుమార్ పుస్తక ప్రదర్శన నిర్వహించారు. హైస్కూలు విద్యార్థులు, పాఠకులు దీనిని తిలకించారు.

పుస్తకాలు విజ్ఞాన ద్వారాలు

బాలాజీచెరువు: విద్యార్థులు, యువతలో పుస్తక పఠనాసక్తి పెంపొందింపజేయడానికి అధ్యాపకులు కృషి చేయాలని ఐడియల్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీకాంత్ అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రంథాలయాల సద్వినియోగంతో ఉన్నత స్థాయిలో ఉన్నామని, గ్రంథాలయాలు ఎప్పటికీ ఆధునిక దేవాలయాలు వంటివన్నారు. గ్రంథాలయాలను సందర్శించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు జీవీ కృష్ణంరాజు, ఏఓ జీవీకే వర్మ, గ్రంథాలయ పరిపాలనాధికారి కొక్కిరమెట్ల సాయిబాబు పాల్గొన్నారు. అదేవిధంగా గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీనగర్ హైస్కూల్ హెచ్‌ఎం వెంకటేశ్వరరావు పాల్గొని, పుస్తక ప్రదర్శనను ప్రారంభించారు. లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చాగంటి కోటేశ్వరరావుకు ఎస్పీడీ అభినందనలు


చాగంటి దంపతులకు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఎస్పీడీ శ్రీనివాసరావు

కాకినాడ రూరల్: విద్యార్థుల నైతిక విలువల సలహాదారుగా నియమితులైన ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావును ఐఏఎస్ అధికారి, సమగ్ర శిక్షా పథక సంచాలకులు(ఎస్పీడీ) బి.శ్రీనివాసరావు శుక్రవారం మర్యాదపూర్వంగా కలిశారు. తిమ్మాపురం గ్రామ పరిధిలోని ఆయన నివాసం వద్ద చాగంటిని కలిసిన శ్రీనివాసరావు అభినందనలు తెలిపారు. ఆయన వెంట ఆర్జేడీ నాగమణి తదితరులున్నారు.

సామాన్యులపై మోయలేని భారం

- కలెక్టరేట్ వద్ద ధర్నాలో సీపీఎం నేతలు
- ముగిసిన ప్రజా పోరు


ధర్నా నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

కాకినాడ సిటీ: ప్రజా సమస్యల పరిష్కారానికి సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాపోరు కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకులు ఎం రాజశేఖర్, దువ్వా శేషుబాబ్జీ, కె సత్తిరాజు, పలివెల వీరబాబు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం సంపన్నులకు వరాలు కురిపిస్తూ, సామాన్యులపై భారాలు మోపుతోందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలు, చిన్నారులపై జరుగుతున్న హత్యాచారాలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు దేశ ప్రజల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మద్యం పాలసీ దారుణమన్నారు. ట్రూఅప్ చార్జీల పేరుతో ప్రజలపై వేసిన విద్యుత్ భారాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం డీఆర్వోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మలక వెంకటరమణ సూరిబాబు, మేడిశెట్టి వెంకటరమణ, పాలిక రాజేంద్రప్రసాద్, సీహెచ్ రమణి, భూలక్ష్మి, ఏసూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలను నిరసిస్తూ ప్రజా పోరు


వలసపాకలలో కరపత్రాలు పంచుతున్న సీపీఎం నాయకులు

కరప: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలను, అడ్డూఅదుపూ లేకుండా పెరిగిపోతున్న నిత్యావసర వస్తువుల ధరలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాపోరు సాగిస్తున్నట్టు పార్టీ జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ తెలిపారు. ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని వలసపాకలలో ఆయనతో పాటు, పార్టీ నాయకులు సీహెచ్ రమణి, గంగాభవానీ తదితరులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంచారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ, నిత్యావసరాల ధరలు అరికట్టడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మహిళలు, చిన్నారులు, దళితులపై అత్యాచారాలు జరుగుతున్నా, కనీస చర్యలు తీసుకోని ప్రభుత్వ తీరును ఎండకట్టారు. నిరుద్యోగం, జమిలి ఎన్నికలు, పోలవరం నిర్వాసితులు సమస్యల పరిష్కారం కోరుతూ, కూటమి పార్టీలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్న డిమాండ్లతో ప్రజాపోరు చేపట్టినట్టు తెలిపారు.

అరుదైన గుండె శస్త్ర చికిత్స


కోలుకున్న రాఘవులుతో వైద్యులు

కాకినాడ క్రైం: కాకినాడ అపోలో ఆసుపత్రిలో అరుదైన గుండె శస్త్రచికిత్స జరిగింది. దీనిపై సీఈవో ఐవీ రమణ శుక్రవారం ఇక్కడ విలేకరుల సమావేశం నిర్వహించగా, కార్డియాలజీ నిపుణుడు డాక్టర్ తంగెళ్ల వెంకటేశ్వరరావు వివరాలు వెల్లడించారు. పిఠాపురం మండలం కందరాడ గ్రామానికి చెందిన 74 ఏళ్ల సేనాపతి రాఘవులు ఆయాసం, గుండె అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరాడు. అతడిని పరీక్షించి గుండె కవాటం మూసుకుపోయినట్టు గుర్తించారు. గుండె స్థితిని అనుసరించి గుండె కవాటం బృహద్దమని కవాటం సర్జరీ అవసరమని నిర్ధారించారు. విజయవంతంగా బృహద్దమని కవాటం మార్చిడి చేశారు. వైద్య పరిభాషలో దీనిని ట్రాన్స్ క్యాథటర్ ఆరోటిక్ వాల్వ్ ఇంప్లాంటేషన్(టీఏవీఐ) అంటారు. ఈ శస్త్రచికిత్సలో కార్డియాలజిస్ట్ సాజిత్ కిషన్, మత్తు వైద్య నిపుణుడు డాక్టర్ ప్రగడ నాగేశ్వరరావు బృందం కీలకంగా వ్యవహరించారు. శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న రాఘవులు మీడియాతో మాట్లాడారు.

శివాలయాలకు కార్తిక పౌర్ణమి శోభ

- భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు
- శివుడికి ప్రత్యేక అభిషేకాలు

బోట్‌క్లబ్: కార్తిక పౌర్ణమి సందర్భంగా నగరంలోని శివాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి శివాలయాల్లో దీపాలు వెలిగించారు. జమ్మి, ఉసిరి చెట్ల వద్ద దీపాలు పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక దేవాలయం వీధిలోని బాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో తెల్లవారుజాము నుంచి భక్తులు శివలింగాలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భీమేశ్వరస్వామి వారికి ఏకాదశ రుద్రాభిషేకం, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ రాపర్తి రాజేశ్వరరావు ఏర్పాట్లు చేశారు. స్థానిక భానుగుడి భానులింగేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకుడు హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి పంచామృతాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సూర్యారావుపేటలోని బాలాత్రిపుర సుందరి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక సాంబమూర్తినగర్‌లోని శివాలయంలో, జగన్నాథపురంలోని శివాలయంలోను భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా శివాలయాల్లో జ్వాలా తోరణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


భానుగుడిలోని భానులింగేశ్వర స్వామికి క్షీరాభిషేకం చేస్తున్న పండితులు

బుద్ధవిహార్‌లో ఘనంగా కార్తిక పౌర్ణమి

బౌద్ధులకు ప్రీతిపాత్రమైన కార్తిక పౌర్ణమి వేడుకలు అంబేడ్కర్ బుద్ధవిహార్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొలుత స్థానిక బుద్ధవిహార్ నుంచి అంబేడ్కర్ విగ్రహం, మెయిన్ రోడ్డు మీదుగా ధమ్మ శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం విహార్‌లో బుద్ధ వందన పంచశీల ధ్యానం, ఆచరణ, అంబేడ్కర్ రచన, బుద్ధుడు అతని ధమ్మం పఠనం చేశారు. అనంతరం బుద్ధ వంశం అంశంపై రిటైర్డ్ ప్రొఫెసర్ చెల్లి ఉషారాణి బుద్ధ ప్రవచనం చేశారు. దుష్కర్మల వల్ల ఆయుష్షు ఏ విధంగా తగ్గుతుందో వివరించారు. జేఎన్‌టీయూకే ప్రొఫెసర్ బత్తుల తిరుమలకృష్ణ మైత్రీ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బుద్ధ విహార్ అధ్యక్షుడు కె.బాబ్జి, కార్యదర్శి కె.రామారావు, ట్రెజరర్ పి.రాంప్రసాద్, సభ్యులు వెంకటరావు, సరోజిని, పవన్‌కుమార్ పాల్గొన్నారు.


కరప ఉప్పాలమ్మ తల్లి ఆలయంలో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

సామూహిక కుంకుమ పూజలు

కరప: గ్రామ దేవత ఉప్పాలమ్మ తల్లి ఆలయంలో శుక్రవారం సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. ముందుగా కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజా కార్యక్రమాలు జరిపారు. కరప, పరిసర గ్రామాల నుంచి 95 మంది మహిళలు కుంకుమ పూజలు చేయించుకోవడానికి రాగా, వేద పండితులు విలపర్తి సత్యకృష్ణ పూజాదికాలు నిర్వహించారు. ప్రతి నెలా పౌర్ణమి రోజున సామూహిక కుంకుమ పూజలు చేయిస్తున్నట్టు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ చిన్నారి మురళీకృష్ణ తెలిపారు. కుంకుమ పూజలు చేయించుకున్న భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.


దేవాలయం వీధిలోని భీమేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఘనంగా కార్తిక పౌర్ణమి పూజలు

కరప, నడకుదురు, గురజనాపల్లి, గొర్రిపూడి, పెద్దాపురప్పాడు, పెనుగుదురు, గొర్రిపూడి, వేళంగి, సిరిపురం, కూరాడ, వేములవాడ, వాకాడ, అరట్లకట్ట, జెడ్.భావారం, కొరిపల్లి గ్రామాల్లోని విష్ణాలయం, శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక విష్ణ్వాలయంలో రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారికి పూజాదికాలు నిర్వహించారు. కరప పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి, స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చన చేశారు. శివాలయంలో అర్చకుడు విలపర్తి శ్రీనివాస్ స్వామి, అమ్మవార్లకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు ఆలయాల్లో దీప, సాలిగ్రామ, ఉసిరి, కొబ్బరి బొండాలను బ్రాహ్మణులకు దానమిచ్చి, ఆశీర్వాదం పొందారు. యండమూరులోని సామ్రాజ్యలక్ష్మి, గోదాదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. కరప విష్ణ్వాలయంవద్ద కార్తికపౌర్ణమి సందర్భంగా రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి, పూజాదికాలు నిర్వహించారు. రాత్రి సమయంలో జ్వాలా తోరణం వెలిగించారు.



కరప విష్ణ్వాలయం వద్ద నిర్వహిస్తున్న జ్వాలా తోరణం


ధమ్మశాంతి ర్యాలీ నిర్వహిస్తున్న బుద్ధ విహార్ సభ్యులు

ఆలయాల వద్ద జ్వాలా తోరణం


రమణయ్యపేట ఆర్టీసీ కాలనీ వద్ద జ్వాలా తోరణాన్ని తిలకిస్తున్న భక్తులు

కాకినాడ రూరల్: కార్తిక మాసంలో అత్యంత పవిత్రమైన పౌర్ణమి నోములతో భక్తులు తరించారు. పరమేశ్వరుడి అనుగ్రహం కోసం ఉదయం నుంచి ఉపవాసాలు ఉండి, సాయంత్రం పిండి వంటలతో నైవేద్యం సమర్పించి, తోరాలతో కార్తిక కేదారేశ్వరుడి అనుగ్రహం కోసం పూజలు నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సూర్యరావుపేట బీచ్‌లో పుణ్య స్నానాలు ఆచరించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. రాత్రి కాకినాడ ఆర్టీసీ కాలనీ వద్ద పార్వతీ సమేత త్ర్యయంబకేశ్వరస్వామి ఆలయంతో పాటు, పలు చోట్ల జ్వాలా తోరణం ఘనంగా నిర్వహించారు. శ్రీపీఠంలో శివపార్వతుల కల్యాణోత్సవంలో భాగంగా మారేడు దళాలతో పూజలు నిర్వహించారు.


శ్రీపీఠంలో శివపార్వతుల కల్యాణోత్సవం